# బాల రావణాయణం



నాస్తిక తత్వవేత్త
బి.రామకృష్ణ

చార్వాక ఆశ్రమం
నిడమర్రు

# బాల రావణాయణం

నాస్తికతత్వవేత్త :

## బి. రామకృష్ణ

**చార్వాకాశ్రమ ప్రచురణలు**

**నిడమర్రు**



బాల రావణాయణం

రచన : రామకృష్ణ

మొదటి ముద్రణ : ఏప్రిల్ 2010

వెల : **50.00** రూ॥లు

ప్రతులకు :

బి. సుధాకర్,
చార్వాకాశ్రమం,
నిడమర్రు పోస్ట్ - 522 503.
మంగళగిరి మండలం,
గుంటూరు జిల్లా.
ఫోన్ : 9290619550
08645 - 231778

మైత్రి బుక్ హౌస్, విజయవాడ.

ముద్రణ :
లోకాయత ప్రింటర్స్,
నిడమర్రు.

# నామాట

రామాయణం చారిత్రకమా ? కాదా ? అన్నది వేరే ప్రశ్న. ఇది రామాయణానికి ప్రతి కావ్యం అని తెలుసు. అయనం అంటే మార్గము అని అర్థం. రావణుని యొక్క మార్గం కాబట్టి రావణాయణం అనేది దీనికి సార్థకం అవుతుంది.

ఇక్కడ మనకు కావలసినది సంఘటనలే, కాని, రామాయణం చారిత్రకమా ? కాదా ? అన్న ప్రశ్న కాదు. రామాయణం చారిత్రకమైంది కాదని తేలిపోయింది. అలాంటప్పుడు, ఈ రచన దేనికి? అన్న సందేహం చాలా మంది పాఠకుల్లో చోటు చేసుకుంటుంది.

భారతం, రామాయణం, భాగవతాలలో భారతం అనేది ఇతిహాసమని, రామాయణం కావ్యమని, భాగవతం పురాణమని అంటారు కొంతమంది. భారత రామాయణాలను ఇతిహాసాలు అంటారు. వాళ్లకి ఈ పుస్తకం సమాధానంగా నిలుస్తుందేమో ?

"రామాయణం" ఆర్య, ద్రావిడ సంగ్రామం తప్ప అన్యం కాదని సర్వేపల్లి రాధాకృష్ణ లాంటి వాళ్లే అంగీకరించారు.

కాని, మన మిత్రులు ఇది ఆహార సేకరణకు ఉత్పాదనకు మధ్య జరిగిన సంఘర్షణగా చెప్తారు. వీరిని అనుసరించి మరి కొంతమంది కూడా చెప్పుటం ప్రారంభించారు.

మన మిత్రులు ఎవరికీ ఇండియా చరిత్ర తెలుసుకోవాలని, ఇండియా అంటే ఏమిటో తెలుసుకోవాలనే కాంక్ష కాని, జిజ్ఞాస గాని ఉన్నట్లు తెలియదు. ఒక్క ముక్కలో చెప్పాలంటే కోపం వచ్చినా ఒక సత్యం చెప్పక తప్పదేమో ? మన మిత్రులకు ఇండియా చరిత్ర గురించి అ,ఆలు తెలియవన్నా ఆశ్చర్యం కలగదేమో ? ఇంత మాటన్నందుకు ఎవరికీ ఆగ్రహం రానవసరంలేదు.

ఇండియా చరిత్రను తెలుసుకోవడానికి, ఆర్యుల సాహిత్యం అన్ని రంగాలకు చెందిన సాక్షీభూతంగా నిలుస్తుంది. ఇది ఓపికతో చదివితే చాలు, ఇండియా చరిత్ర స్వరూప స్వభావాలు తెలుస్తాయి.

ఆర్య ద్రావిడ భేదం ఇంగ్లీషు వాళ్లు వచ్చిన తరువాతే ఏర్పడ్డది. అంతకు ముందు లేదనే వాదన ఒకటి చెపుతారు. ఇది అవి చారిత రమణీయం, పసలేనిది. గౌతముడు ధర్మ సూత్రాలలో ఆర్య అనార్య భేదమున్నట్లు చెప్పాడు.



ఆర్యులు మూడు వర్ణాలనీ (ఆర్యాస్త్రైవర్ణికాః అనార్యశ్శూద్రః)

అనార్యులు శూద్రులుగా ఒకే వర్ణమని గౌతమ ధర్మశాస్త్రంలో చెప్పబడ్డది. గౌతముడు ఇంగ్లీషు వాళ్ల కంటే చాలా ముందటి వాడు. కాబట్టి, ఈ వాదన మనం వినదగింది కాదు. ఈ వాదం R.N.A పరీక్ష వల్ల పరాస్థమైంది.

ఈనాడు కొంతమంది వింతవాదం లేవనెత్తుతున్నారు. ఆర్యులు ఈ నేలపై పుట్టిన వాళ్లే, ఇంకోచోటు నుండి వచ్చినవాళ్లు కాదని అంటారు. ఈ వాదం ఒకప్పుడు ఉండేది. మధ్యలో ఆగిపోయింది. ఇది మరల ఇటీవల తలెత్తింది. రాష్ట్రీయ స్వయం సేవక సంఘం, భారతీయ జనతాపార్టీ, దాని అనుబంధ సంస్థలు అంటే హిందూ మత సంస్థలు, ఈ వాదాన్ని లేవనెత్తుతున్నాయి. కాని, ఇది అవాస్తవం.

ఆర్యులు బయట నుండి వచ్చిన వాళ్లేనని చెప్పటానికి చాలా నిదర్శనాలు ఉన్నాయి. వాళ్ల సాహిత్యమే ఈ విషయాన్ని పట్టి ఇస్తుంది. స్థల విస్తరణ భీతిచే ఆ వివరణ అంతా ఇక్కడ ఇవ్వడం లేదు.

## ఇక రామాయణ విషయం చూద్దాం

రామాయణం అంటే రామస్య అయనం అని అర్థం. రాముడు ఎంత మంచివాడు ? ఆయన అందరికి ఆచరణ యోగ్యుడా కాదా ? అన్నది సందేహం.

జాతిద్రోహి, స్త్రీ హంతకుడు, స్త్రీ విరోధి అయిన రాముడు మనకు ఆదర్శ పురుషుడా ? రామాయణంలో రాముడి గొప్పతనం ఏది ? ఏమిటి ?

రాముణ్ణి ఎందుకు గొప్పవాడంటారు ? రాముడు ఏక పత్నీవ్రతుడనా ? భరతుడు ఏక పత్నీ వ్రతుడు కాదా ? లక్ష్మణ శత్రుఘ్నుల సంగతి ఏమిటి ?

రాముడు పితృవాక్య పరిపాలకుడా ? రాముణ్ణి అడవికి పొమ్మని దశరధుడు నోటితో అన్నట్లు వాల్మీకి ఎక్కడా రాయలేదు. కైక మాటవిని రాముడు అడవులకు పోయాడు. అట్లాంటప్పుడు రాముడు పితృవాక్య పరిపాలకుడు ఎట్లా అవుతాడు ?

రాముడు పెళ్లి అయిన తరువాత, సీతనేమైనా సుఖపెట్టినట్లు వాల్మీకి వ్రాశాడా? అది కూడా కాదు, పెళ్లి అయిన తరువాత సీతను రాముడు చాలా కష్టాల పాలు చేశాడు. అరణ్యవాసం చేయించాడు. చివరకు రావణుని వంకతోశీల పరీక్ష చేశాడు. ఆ తరువాత నిండు గర్భవతి అనికూడా విచారించక నట్టడవిలో విడిచి పుచ్చాడు. రాముణ్ణి కట్టుకుని సీత సుఖపడింది ఏమీలేదు. ఆత్మహత్య చేసుకోవలసి వచ్చింది. నిజంగా రాముడు స్త్రీ విరోధి అని రుజువు చేయవచ్చు.

రాముడేమన్నా పండితుడా ? కైక పుణ్యమా అని, విశ్వామిత్రుడి సఖ్యమా అని కొంతలో కొంత విలువిద్యలో ఆరితేరిన వాడని చెప్పవచ్చు. ఇది తప్ప రాముడి గొప్పతనం ఏమైనా ఉందా ? ఎందుకు రాముణ్ణి "నాగ దేశీయులు" గొప్పగా చెప్పుకోవాలి?

ప్రజల్ని ఏమన్నా సరిగా పాలించాడా అంటే, అదీకాదనే చెప్పాలి. "అన్నమో రామచంద్రా" అని జనం రాముడి రాజ్యంలో, గోలపెట్టినట్లు చెప్తారు. అంతే గాని, రావణ రాజ్యంలో కాదు.

"అలో లక్ష్మణా" అని కూడా అన్నట్లు దాఖలాలున్నాయి. ప్రస్తుతం నేడు ఒక తెగ రెడ్లలో పసుపుకొమ్ము పెండ్లి అయిన స్త్రీ కట్టుకోవటం ఆచారంగా ఉంది. ఇది రాముడు వేసిన పన్నులకు తాళలేక వంటిమీద బంగారం అంతా అయిపోగా పసుపుకొమ్ము అని వాళ్లు చెప్తారు.

రాముడు "విష్ణువనే ఆర్యుల దేవుడి అవతారం" అందుకని అతన్ని గొప్పవాడు అనాలని అంటారా? తథాస్తు.

రాముడు <u>ముసలివాడైన</u> వాలిని చంపలేక <u>దొంగతనంగా</u> చంపిన వీరుడు. దేవుడి అవతారం కదా? అనే సందేహం జనానికి రాదా ? అందుకే వేమన రాముణ్ని గూర్చి

కనక మృగము భువినికద్దు లేదనకయే
తరుణి విడిచిపోడె దాశరథియు
తెలివి లేనివాడు దేవుడెట్లాయెరా !
విశ్వదాభిరామ ! వినురవేమ ! అని ఎగతాళి చేసాడు.

## రావణ విషయం దీనికి భిన్నంగా ఉంది

రావన్న మహా పండితుడు. విలువిద్యలో అందెవేసిన చేయి. అసలు లంకా నగరమే పండితులకు



ఆటపట్టు. ఏ స్త్రీని గూడా బలాత్కరించి ఎరుగడు దానికి సీత వృత్తాంతమే సాక్ష్యము.

రాముడికి మించిన భ్రాతృ ప్రేమ కలవాడు. రాముడికి మించిన అని దేనికి అంటున్నానంటే, నిజంగా విభీషణుడు రాజ్యకాంక్ష చేత శత్రువుల శిబిరంలో చేరాడు. తమ్ముడి మీద ప్రేమతో అతని భార్య అయిన సరమ–గంధర్వ జాతి స్త్రీ కూతురు అయిన త్రిజటను సొంత మనుషుల్లానే చూచాడు. రాముడికి ఈ పరిస్థితి తటస్థించలేదు. ఒక వేళ తటస్థించి ఉంటే, అతని సోదర ప్రేమ బయట పడేది.

దసగీవుడు స్త్రీ విరోధి కాదు. స్త్రీ హంతకుడు అసలే కాదు. జాతి విరోధి కూడా కాదు. ఈ మూడు లక్షణాలు రాముడిలో జీర్ణమైనాయి. రావన్నకు వాల్మీకి ప్రకారం 500 మంది కాంతలు ఉన్నట్లు తెలుస్తుంది. వాళ్ళల్లో అంతా రావన్న అంటే పడిచచ్చేవాళ్లే కాని, ఒక్కరు కాక ఒకరైనా దసగీవుడంటే గిట్టనివారులేరు. అతని అందానికి, సౌందర్యానికి, పాండిత్యానికి, ముగ్ధులైన స్త్రీలే, అతని వద్ద మెలగడం భాగ్యంగా భావించిన వాళ్లే, అంతెందుకు ? సీత విషయాన్నే చూద్దాం. అమెకు ఇష్టం కాకపోతే ఒంటిమీద చేయికూడా వేయడు. ఇదంతా వాల్మీకి కథనం ప్రకారమే చెప్పుకుంటున్నాం.

రావన్న అపార పాండితీ ధురంధరుడు సంస్కృతంలో తొమ్మిది వ్యాకరణాలు చదివిన మహా మేధావి. ఇతడు "పంచచామరము" మొదలైన వృత్తాలలో శివస్తోత్రం వ్రాసినవాడు. ఈనాటికీ శివార్చకులు రావన్న వ్రాసిన శివస్తోత్రాలనే పారాయణం చేయటం చూస్తాం. ఈ విషయం చాలా మంది శివభక్తులు, శివాలయ అర్చకులు నాతో చెప్పారు. రావన్న వ్రాసిన స్తోత్రాలను కొన్నింటిని క్రింద తెలియపరుస్తున్నాం.

"జటా కటా హసంభ్రమ భ్రమన్నిలింప నిర్ఝరీ
విలోలవీచి వల్లరీ విరాజ మాన మూర్ధని
ధగద్ధగద్ధగజ్జ్వలల్లలాట పట్టపావకే
కిశోర చంద్రశేఖరే రతిః ప్రతిక్షణం మమ॥

ధరాధరేంద్ర నందినీ విలాస బంధు బంధుర
స్ఫురద్దిగంత సంతతి ప్రమోద మాన మానసే
కృపాకటాక్ష ధోరణీ నిరుద్ధదుర్ధరాపది

క్వచిచ్చిదంబరేమనో వినోదమేతువస్తుని ః”

జటా భుజంగ పింగళ స్ఫురత్ఫణామణి ప్రభా
కదంబ కుంకుమ ద్రవ ప్రలిప్త దిగ్వధూముఖే
మదాంధ సింధుర స్ఫురత్త్వ గుత్తరీయమేదురే
మనో వినోద మద్భుతం బిభర్తుభూత భర్తరి ॥

సహస్ర లోచన ప్రభృత్యశేషలేఖ శేఖర
ప్రసూన ధూళి ధోరణీ విధూసరాంఘ్రి పీఠ భూ ః
భుజంగ రాజ మాలయా నిబద్ధజాట జూటక ః
శ్రియై చిరాయజాయతాం చకోర బంధుశేఖర ః ॥

లలాట చత్వరజ్వలద్ధనం జయ స్ఫులింగ భా
నిపీత పంచసాయకం, నమన్నిలింపనాయకమ్
సుధామయూఖ లేఖయా, విరాజమాన శేఖరమ్
మహాకపాలి సంపదే శిరోజటాలమస్తున ః॥

కరాల భాలపట్టికా ధగద్ధగద్ధగజ్జ్వల
ద్ధనంజయా ధరీకృత ప్రచండ పంచసాయకే
ధరా ధరేంద్ర నందినీ కుచాగ్ర చిత్రపత్రక
ప్రగల్భనైశ శిల్పిని త్రిలోచనే మతిర్మమ॥

నవీనమేఘమండలీ నిరుద్ధధుర్ధర స్ఫుర
త్కుహూ నిశీధినీ తమః ప్రబంధ బంధు కంధర ః
నిలింప నిర్ఘరీ ధరస్తనోతు కృత్తి సింధుర ః
కలానిధాన బంధురః శ్రియం జగద్ధురంధర ః ॥

ప్రఫుల్ల నీలపంకజ ప్రపంచ కాళి మచ్ఛటా
విడంచికంఠ కంధరా రుచిప్రబంధకంధరమ్



స్మరచ్ఛిదం పురచ్ఛిదం భవచ్ఛిదం మఖచ్ఛిదమ్
గజచ్ఛిదాం ధకచ్ఛిదం తమంతకచ్ఛిదం భజే ॥

అగర్వ సర్వమంగళా కలాకదంబ మంజరీ
రస ప్రవాహ మాధురీ విజృంభణా మధు వ్రతమ్
స్మరాంతకం – పురాంతకం – భవాంతకం – మఖాంతకమ్
గజాంతకాంధ కాంతకం తమంత కాంతకం భజే ॥

జయత్వదభ్ర విభ్రమ భ్రమద్భుజంగ మస్ఫుర
ద్ధగద్ధగ ద్వినిర్గమ త్కరాల భాలహవ్యవాట్
ధి మిద్ధి మిద్ధి మిధ్వనన్మృదంగ తుంగ మంగళ
ధ్వనిక్రమ ప్రవర్తిత ప్రచండ తాండవ ః శివ ః ॥

దృషద్విచిత్ర తల్పయో ర్భుజంగ మౌక్తిక స్రజో
ర్గరిష్ఠ రత్నలోష్ఠయో ః సుహృద్విపక్ష పక్షయో ః
తృణారవింద చక్షుషో ప్రజా మహీ మహేంద్రయో ః
నమం ప్రవర్తయన్మన ః కదా సదాశివం భజే ॥

కదానిలింప నిర్ఝరీ నికుంజ కోటరేవ స
న్విముక్త దుర్మల ః సదా శిరఃస్థమంజలిం వహన్
విముక్తలోల లోచనా లలామ భాల లగ్నకః
శివేతి మంత్రముచ్చరన్ కదా సుఖీభవామ్యహమ్ ॥

ఇమం హి నిత్యమేవముక్త ముత్తమోత్తమం స్తవమ్
పఠన్ స్మరన్ బ్రువన్నరో విశిద్ధిమేతి సంతతమ్
హరే గురౌ సభక్తి మాశుయాతి నాన్యథా గతిమ్
విమోహనం హిదేహినాంతు శంకరస్య చింతనమ్ ॥

పూజా వసానసమయే దశవక్త్ర దసగీవ, గీతమ్
యః శంభు పూజనమిదం పఠతి ప్రదోషే

తస్యస్థిరాం రథగజేంద్ర తురంగయుక్తామ్
లక్ష్మీసదైవ సుముఖీం ప్రదదాతి శంభు ః ॥

ఇవి రావన్న రాసినవే.

ఇంతేగాదు, ఇతణ్ణి గూర్చి చెపితే అభిమానులకే ఆశ్చర్యం వేస్తుందేమో ? ఇతడు తెలుగువాడు. గోండు జాతీయుడు. గోండు భాషకూడా ద్రావిడ భాషల్లో వొకటి. దసగీవుడు ప్రథమాంధ్ర వ్యాకర్తగా ప్రసిద్ధి చెందినవాడు రావణ కారికల పేరుతో తెలుగు వ్యాకరణ గ్రంథాలలో ఉదాహరణలు కనిపిస్తున్నాయి.

దసగీవుడు ప్రముఖ తాత్త్వికుడు. కణాదుడు అనే ఆయన వైశేషిక దర్శనం అనే పేరుతో ఒక దర్శనం వ్రాశాడు. కణాదుడు అసలు పేరు ఏమిటో తెలియదుగాని, ఆ పేరుతోనే ఆయన ప్రసిద్ధి చెందినవాడు. ఇది కేవలం అణు సిద్ధాంతాన్ని తెలిపే దర్శన గ్రంథం. అంటే, ఈ ప్రపంచానికి మూలం అణువులే గాని, ఈశ్వరుడు కాదని దేవుని అస్తిత్వాన్ని వ్యతిరేకించిన, అసలైన సిసలైన, దేశీయ తాత్త్విక గ్రంథం. దీనికి రావణుడు వ్యాఖ్యానం వ్రాశాడు. రావణుడు వ్రాసిన వ్యాఖ్యానాన్ని "రావణ భాష్యం" అని అంటారు. ప్రస్తుతం ఇది అచ్చులో లేకపోయినా, వైశేషిక భాష్య గ్రంథాలలో ప్రముఖంగానే పేర్కొన బడింది. చాలా తాత్త్విక గ్రంథాలలో రావణ భాష్యం ఉదహరించబడింది.

ఇతనిలో గుణగణాలు పెక్కుఉన్నాయి. ఇవి మచ్చునకు మాత్రమే. సజ్జనుడు జాతి ప్రయోజనం కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధమైనవాడు. ఎన్నో మంచిలక్షణాలు ఉన్నవాడు

ఇక దసగీవ, చుప్పనాక, దసాసి మొదలైన శబ్దాలు సంస్కృతీ కరణం చెంది దశగ్రీవ శూర్పణఖ దశాస్య మొదలైన పదాలుగా ఏర్పడ్డాయి.

ద్రావిడ భాషలలో దసగీవ అంటే ఇతరులను ఏడిపించేవాడని అర్థం. చుప్పనాక దసాసి మొదలైన శబ్దాలను కూడా ఇట్లాగే అర్థం చేసుకోవాలి.

రక్షో, రాక్షస శబ్దాలు గూడా సంస్కృత నిఘంటువులలో ఇటీవలి కాలంలో చేరినవి. నిఘంటు కర్తలలో ఏకాభిప్రాయం లేక, ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వ్రాశారు.



కోయ భాషలో రాకు అనీ, తెలుగులో రక్కు అనీ, కన్నడంలో రాక అని శబ్దాలు కనిపిస్తున్నాయి. వీటన్నింటికి గిల్లుట, రక్కుట, బాధించుట అనే అర్థాలు. వీటిని సంస్కృతంలోకి మార్చి చెడు అర్థాలు కల్పించి ప్రచారం చేశారు.

మన చరిత్ర మనకు లేకుండా చేశారు. మనం మనం కాకుండా చేశారు ఆర్యులు. ఆర్యులు రాక మునుపు మన దేశ చరిత్ర ఏమిటో మనకు తెలియదు. మనం తెలుసుకోవటానికి ప్రయత్నం చేయం. అందుకని, మనం మన చరిత్రను వ్రాసుకోవాలి. పురాణాలలోను, ఇతిహాసాలుగా చెప్పే వాటిలోను ఉన్న మన చరిత్ర సమస్తం తిరగరాసుకోవాలి. ఈ మాటన్నందుకు ఆగ్రహంగానీ ఆవేశంగానీ, ఎవరికీ రానవసం లేదు.

ఎవరు ఎన్ని చెప్పినా ఆర్యులు విదేశం నుండి వచ్చినవాళ్లే. ఇందులో సందేహించే పనిలేదు. మనం మూల వాసులం. మనల్ని వాడుకోవడం కోసం, మన సామాజిక వ్యవస్థను ఛిన్నా భిన్నం చేశారు. అందుకే ఆర్యులు మన దేశం మీద రెండు రకాల దాడులు చేశారు అంటున్నాం.

# బాలరావణాయణం

రామాయణాలు చాలా వున్నాయి. అవి చెప్పే రామకథలే ఒక ముఖంగా లేవు.

బౌద్ధులకూ, జైనులకూ రామాయణాలున్నాయి. వాటి కథలకూ, హిందూ రామాయణాల కథనాలకూ పొంతన లేదు.

ఇవికాక, భూటాన్‌కూ, లావోస్‌కూ, మలేసియాకూ, సయాంకూ రామాయణాలున్నాయి. అవి చెప్పే రామకథలకూ, ఇతర రామాయణాలు చెప్పే రామకథలకూ చాలా తేడాలున్నాయి.

పైగా, సయాంలో ఒక అయోధ్యానగరం కూడా వుంది. అక్కడి ప్రభువుల పేర్లలో రామాధిబోధ, రామేశ్వర, రామయజ్ఞ, రామాధిపతి అంటూ రామనామం వుంది.

అంటే, జానపద గాథగా వున్న ఒకానొక రామకథ ఆనోటా ఆనోటా పడి వివిధ దేశాల, మతాల వాఙ్మయంలో అనేక రకాలుగా ప్రవేశించిందన్నమాట !

వైదిక వాఙ్మయంలో ఎక్కడా రామకథ ప్రస్తావన లేదు. ఋగ్వేదంలో రామ, లక్ష్మణ, సీతల పేర్లు కనిపిస్తాయి కాని, వాటి మధ్య ఏ చుట్టరికమూ లేదు.

బౌద్ధ రామాయణంలోని సీత రాముడికి స్వయానా చెల్లెలు, పెండ్లాం కూడా, భూటాన్ రామాయణంలో ఆమె రామలక్ష్మణులిద్దరికీ ఉమ్మడి పెండ్లాం.

మలేసియా రామాయణంలో మండోదరి దశరథుడి పెద్ద భార్య. మరికొన్ని రామాయణాల్లో మండోదరి వాలికి అంగదుణ్ని కన్న తరవాత రావణుడికి పెండ్లామై సీతను కన్నది.

రావణుడు పోటీ పడింది రాముడితో కాదు, దశరథుడితో. ఆ పోటీ సీత కోసం కాదు, కౌసల్య కోసం. పెట్టెలో దొరికింది సీతకాదు, కౌసల్య.

లావోస్ రామాయణం ప్రకారం హనుమంతుడు రాముడి కొడుకు.

ఆరుద్రగారి "రాముడికి సీత ఏమవుతుంది ?" అనే గ్రంథం చదివితే ఇలాంటి వింతలు విడ్డూరాలు మరెన్నో బయట పడతాయి.



అయితే, వాల్మీకి రామాయణం ఒక్కటే ఆదికావ్యమనీ, దాన్నే ప్రమాణంగా తీసుకోవాలనీ హిందూ పండితులంటారు. వాల్మీకి అయినా చెట్టు చాటున దాగి నారదుడి వల్ల ఆ కథ విని కావ్యం అల్లినట్లు తన రామాయణంలోనే చెప్పుకున్నాడు. కాబట్టి, రామాయణాలన్నీ ఏదో ఒక జానపదగాథకో, కట్టుకథకో అల్లికలేనని తేలుతుంది. ఎవడి కల్పనాచాతుర్యాన్ని బట్టి వాడు వింత పోకిళ్లు పోయాడని అర్థమవుతుంది.

అవైదిక మతాలను ఎదుర్కోవడం కోసం ఈ దేశంలో బ్రాహ్మణ మతం కల్పించినవే రామాయణ భారత భాగవతాది పురాణాలు. అవన్నీ వాటి తొలిరూపును కోల్పోయినవే. ఆ తరువాతి తరాలవారు వందలాది సంవత్సరాలుగా తమ గుల కొద్దీ అనేకానేక తప్పుడు కథనాలను వాటిలో దోపారు. వాటినే ప్రక్షిప్తాలు (లిచీశిలిజీచీకిజిజిశిలికిచీరి) అంటారు. గ్రంథాలన్నిటిలోను ఇలా ప్రక్షిప్తాలను దోపడం భారతీయ హిందూ బ్రాహ్మణ సంప్రదాయం.

ఇక్కడ వాల్మీకి రామాయణంలోని ఒక చిన్న ఉదంతాన్ని ఉదహరించుకుందాం :

జాబాలి బోధల్ని తిరస్కరిస్తూ రాముడు "యథాహి చోర స్తథాహి బుద్ధ స్తథాగతం నాస్తిక మత్ర విద్ధి" అంటాడు. దాన్నే ఆంధ్ర వాల్మీకి వాసుదాసు "చోరునట్టి వాడు సుమ్ము బుద్ధుడు నాస్తికుండును, తథాగతుండు" అని తెలుగు చేశాడు.

ఈ కథనాన్ని దోపినవాడు బౌద్ధ వ్యతిరేకి మాత్రమే కాదు, వాడు జ్ఞాన భ్రష్టుడు కూడా. ఇలాంటి జ్ఞాన భ్రష్టులే బుద్ధుణ్ని విష్ణువు యొక్క తొమ్మిదో అవతారంగా చేర్చారు. రాముడికీ బుద్ధుడికీ మధ్య కృష్ణావతారమొకటి యేడ్చిందంటున్నారు కదా ? మరి 7వ అవతారంలోని రాముడు 9వ అవతారంలోని బుద్ధుణ్ని తిట్టడమేమిటి ? బుద్ధుడంటే బుద్ధి గలవాడని అనుకుంటారేమోనని బుద్ధుడికి పర్యాయపదమైన తథాగత పదాన్ని జోడించి "బుద్ధుడు నాస్తికుడు, దొంగ" అని తథాగత బుద్ధుణ్ణి ఉద్దేశించి రాముడన్నాడని ఈ దోపుడు తీర్మానం. కాబట్టి, వాల్మీకి కాదు, హిందూ రామాయణాన్ని ఎవడు కథించినా, అందులోని దోపుళ్లన్నీ బ్రాహ్మణ మతవాదుల కల్పనలే. అందుకే చిట్టెడుగా వున్న ఓ కల్పన (గాథ) బుట్టెడై, తట్టెడై, చివరకు గంపెడుగా హిందువులనే వారి నెత్తికెక్కి కూర్చుంది.

వాల్మీకి రామాయణాన్ని బట్టి చూస్తే రాముడి వంటి దుష్టుడు మరే రామాయణ పాత్రల్లోనూ కనిపించడు. యజ్ఞాల పేరిట అడవుల్ని తగలబెడుతున్న మునిమ్రుచ్చుల్ని 'అదేమని' ప్రశ్నించడానికి వచ్చిన తాటకి అనే ముసలావిడను రెండు భుజాలు నరికి, ముక్కు చెవులు కోయించి, అప్పటికీ ఆమె చావకపోతే రొమ్ములో బాణం నాటి చంపిన క్రూర శిఖామణి రాముడు.

తపస్సు చేసుకుంటున్న తన కొడుకు జంబుకుణ్ని ఎందుకు చంపారని అడగడానికి వచ్చిన శూర్పణఖ ముక్కు చెవులు కోయించిన వీర శిఖామణి రాముడు.

అయోముఖి అనే మరో మహిళ ముక్కు, చెవులే కాక, స్తనాలను కూడా కోయించిన పైశాచిక శూరుడు రాముడు.

తన సొంత పెండ్లానికి రెండుసార్లు అగ్నిపరీక్ష పెట్టిన అనుమానపీనుగు రాముడు.

తపస్సు చేసుకుంటున్న శంబుకుడనే శూద్రుణ్ని తలనరికి వేసిన దుర్మార్గుడు, దుర్వర్తనుడు రాముడు.

అలాంటి రాముణ్ని కీర్తించిన వాల్మీకి రామాయణం అతనిలోని ఏ ఒక్క మంచి గుణాన్నయినా ఎందుకు చూపలేక పోయింది ? అతనిలో ఏ ఒక్క మంచిగుణమైనా వుంటే కదా చూపించడానికి ?

మరి ఆ గ్రంథానికి రామాయణమని ఎందుకు పేరు పెట్టినట్లు ?

## రావణాయణం :

కాగా, ఆ వాల్మీకి రామాయణమే ప్రతినాయకుడైన రావణుని ఘనతను ఎంతగానో కొనియాడింది. అతడు మహా పండితుడు, బ్రహ్మజ్ఞాని అన్నది. అతన్ని చంపడం వల్లనే రాముడికి బ్రహ్మహత్యాపాతకం అంటుకున్నదన్నది. లంకలో రావణ నివాసంలోకి తొంగిచూచిన హనుమంతుడు అతని మూర్తిమంతత్వాన్ని పొగిడిన తీరు రామాయణం కళ్లకు కట్టినట్లు వర్ణించింది. రావణ భట్టీయం పేరుతో రావణుడి రచనగా వెలువడిన శివస్తోత్రం శైవ పండితుల్ని ఇప్పటికీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. అందుకే కవిరాజు త్రిపురనేని రామస్వామి తన 'సూతపురాణం'లో మూడవ ఆశ్వాసంలోని యథార్థ రామాయణ రచనలో రావణుని ఘనతను అద్భుతంగా చిత్రించాడు. నిజానికి, అదే రావణాయణం కాని, కవిరాజు త్రిపురనేని దానికి ఆ శీర్షిక యివ్వలేదు. ఆయన అభిమాని బి. రామకృష్ణ ఆ కొరతను తీర్చి తన గ్రంథాన్ని "రావణాయణం" శీర్షికతోనే తీర్చారు.

ఈ గ్రంథంలో చాలా విశిష్టతలున్నాయి. వివిధ చారిత్రక మూలాల నుంచి రావణుడి ప్రాశస్త్యాన్ని, వైదుష్యాన్ని రామకృష్ణ త్రవ్వి తీశారు. రామాయణం ఆధారంగానే రావణుడి బహుముఖ ఘనతను, అతని కొలువులోని వారి దక్షతను బయటకు లాగారు. ఆర్యమూకల కాపట్యాన్ని దాచడానికి ప్రయత్నించిన రామాయణం గుట్టును రట్టు చేశారు. వైశేషికానికి రావణభాష్యమొకటి వున్నదన్న వృత్తాంతాన్ని రామకృష్ణ బయటపెట్టేదాక నాకు తెలియదు. అలాంటి భాష్యం రావణకృతమైతే నిజంగానే అతను అమోఘమైన పండితుడని తేలుతుంది. దోపుళ్లను తీసివేస్తే, సాంఖ్య వైశేషికాలు నాస్తికాలే.



రామకృష్ణ తిరుగులేని నాస్తికులు. అందుకే చార్వాకుని పేరుతో మంగళగిరి వద్ద నిడమర్రులో "చార్వాకాశ్రమం" నెలకొల్పారు. దానికి అనుబంధంగా విద్యాలయం నడిపారు. నాస్తికత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి గ్రంథాలు రచించి ప్రచురించారు. తమ విద్యాలయంలో 1 నుండి 5 వ తరగతి చదువుకొనే విద్యార్థుల కొరకు తెలుగు వాచకాలను ఆధునిక పద్ధతిలో రచించి ప్రచురించారు. ఆ బాల బాలికలను దృష్టిలో వుంచుకొని ఈ "బాల రావణాయణం" వ్రాశారు. కాని, వారు కాలధర్మం చెందాక మాత్రమే ఇది ప్రచురణ అవుతోంది.

మా చిన్నతనంలో, మేము 3, 4 తరగతులు చదువుకొంటున్న రోజుల్లో "బాల రామాయణం" అనే పుస్తకం వుండేది. అది అంతా కలిసి సుమతీ శతకమంత వుండేది. దానిలో సంస్కృత శ్లోకాలు, వాటి తెలుగు తాత్పర్యాలు వుండేవని జ్ఞాపకం. ఆ బాల రామాయణమే తరతరాల దోపుళ్లతో వాల్మీకి రామయణంగా తీరిందేమో !

పరమ కిరాతకుడైన రాముడి చరిత్రకు కితాబు యివ్వనవసరం లేదని రామకృష్ణ భావించారు. ఉత్తమ చరిత్రకల రావణుడికే ప్రాచుర్యమివ్వాలని సంకల్పించారు. అదే లక్ష్యంతో బాల బాలికలకు, సామాన్య చదువరులకు కూడా అర్థం కాగల రీతిలో బాల రావణాయణాన్ని తీర్చిదిద్దారు. నిజానికి ఇది పండితులకు సైతం రావణాయణ మార్గాన్ని చూపగలదని ఆశిస్తున్నాను.

సెలవు.

**రావిపూడి వెంకటాద్రి,**
అధ్యక్షులు,
భారత హేతువాద సంఘం,

9 మార్చి 2010,
చీరాల.

## మన పుస్తకాల ప్రచురణ ఉద్యమంలో మీరూ పాలు పంచుకోండి

నాస్తిక భౌతికవాద సాహిత్య అవసరం ఈనాడు మరింత పెరిగింది. మతవాదులు ప్రజా వ్యతిరేక మత సాహిత్యాన్ని లక్షలాది ప్రతులు ముద్రించి అతి తక్కువ ధరతో అందిస్తున్నారు. ఈ పరిస్థితిలో మనం ప్రజానుకూల లౌకిక సాహిత్యాన్ని చౌకగా అందించాల్సిన అవసరం వుంది. రామకృష్ణగారి రచనలేగాక, నాస్తిక భౌతిక లౌకిక వాద గ్రంథాలకు ముద్రిస్తున్న మాకు ఆర్థికంగా సహకరిస్తున్న మిత్రులకు కృతజ్ఞతలు.

ఈ పుస్తకం ముద్రణకు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రముఖ హేతువాద నాయకులు డా॥ భాను ప్రసాద్ (భద్రాచలం) గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం.

**- చార్వాకాశ్రమం**





# బాల రావణాయణం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=300**